Registered No. HSE/49. [Price : **Rs.1.00** Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 42]** **AMARAVATI, TUESDAY, 10th DECEMBER, 2019.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 10th December, 2019.

## L.A. BILL No. 42 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH EXCISE ACT, 1968.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Excise (Amendment) Act, 2019. Short title and commencement.

(2) It shall be deemed to have come into force on and from the 30th September, 2019.

**2.** In the Andhra Pradesh Excise Act, 1968, in section 22, after clause (d), the following clause shall be added, namely,- Amendment of section 22.

"(e) In the form of Retail Excise Tax, Additional Retail Excise Tax, Manufacture Excise Tax or any other levy, tax, fee or cess, as may be notified". Act No. 17 of 1968.

**3.** The Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2019 is hereby repealed. Repeal of Ordinance No. 5 of 2019.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government have formulated the Excise Policy for 2019-20 and fixed (3500) Shops for 2019-20 i.e. from 01.10.2019 to 30.09.2020 and the A.P. State Beverages Corporation Limited (APSBCL) has been granted exclusive privilege to run these retail liquor outlets in the State from 01.10.2019, vide G.O.Ms.No.373 Revenue (Ex-II) Dept., Dt.22.08.2019.

As per the pricing structure prior to 01.10.2019, the retailers were allowed 10% margin on the issue price of the wholesale depots.

Now, for retailing operations, the APSBCL may require about 4% margin to meet its operational expenditure and therefore, it was decided that the APSBCL may be allowed 4% margin and the balance 6% retailer margin may be remitted to the Government in the form of a new levy by name "Retail Excise Tax".

It was decided to levy a fixed amount per bottle at retail level in the form of Additional Retail Excise Tax (ARET). It was also decided to make a provision for imposing Manufacture Excise Tax and any other levy, tax, fee or cess, as may be necessary for restructuring of taxation in respect of IMFL manufactories and Breweries.

To introduce the above said Retail Excise Tax, Additional Retail Excise Tax, Manufacture Excise Tax and any other levy, tax, fee or cess, as may be notified, it is necessary to amend section 22 of the Andhra Pradesh Excise Act, 1968.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Excise Act, 1968 (A.P.Act No. 17 of 1968), suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Excise (Amendment) Ordinance,2019 [A.P.Ordinance No.5 of 2019] was promulgated on the 30th September, 2019.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**K.NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER (EXCISE & CT)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Excise (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K.NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER (EXCISE & CT

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్, 10వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 42వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2019 సెప్టెంబరు, 30వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2\. ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968 యొక్క 22వ పరిచ్ఛేదపు ఖండము (డి) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా:- 22వ పరిచ్ఛేదమునకు సవరణ. 1968లోని 17వ చట్టము.

"(ఇ) రిటైల్ ఆబ్కారీ పన్ను, అదనపు రిటైల్ ఆబ్కారీ పన్ను, తయారీ ఆబ్కారీ పన్ను లేదా అధిసూచించబడునట్టి ఏదేని ఇతర లెవీ, పన్ను, రుసుము లేదా సెస్సు యొక్క ప్రరూపములో".

3\. ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) అధ్యాదేశము, 2019ని ఇందుమూలముగా రద్దు చేయడమైనది. 2019లోని 5వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రభుత్వము 01-10-2019 నుండి 30-09-2020 కాలావధికిగాను, 2019-20 సంవత్సరానికి ఆబ్కారీ విధానాన్ని రూపొందించి, 2019-20కి (3500) దుకాణాలను స్థిరీకరించింది. 22-08-2019 తేదీగల రెవెన్యూ (ఆబ్కారీ-II) శాఖ, జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.373 ద్వారా 01-10-2019 నుండి రాష్ట్రంలో ఈ రిటైల్ సారా విక్రయ కేంద్రాలను నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడు (ఏపీఎస్‌బీసీఎల్)కు మాత్రమే ప్రత్యేక అధికారములను మంజూరుచేసింది.

01-10-2019 తేదీకి ముందున్న వెల నిర్మాణరూపము ప్రకారం టోకు విక్రయ డిపోల జారీ వెలపై 10 శాతం మార్జిన్‌ను రిటైల్ దుకాణదారులకు అనుమతించడం జరిగేది.

ప్రస్తుతం రిటైల్ అమ్మకపు వ్యవహారములను నిర్వహించేందుకుగాను ఏపీఎస్‌బీసీఎల్ తన నిర్వహణ కార్యకలాపముల వ్యయము నిమిత్తము 4 శాతం మార్జిన్ అవసరమై ఉంటుంది. అందుచేత ఏపీఎస్‌బీసీఎల్‌కు 4 శాతం మార్జిన్ అనుమతించడానికి నిర్ణయించడమైనది. మిగిలిన 6 శాతం రిటైల్ అమ్మకపు మార్జిన్‌ను "రిటైల్ ఆబ్కారీ పన్ను" అను పేరుతో కొత్త విధింపు రూపంలో ప్రభుత్వమునకు జమచేయవలసి ఉంటుంది.

అదనపు రిటైల్ ఆబ్కారీ పన్ను (ఏఆర్ఈటీ) రూపంలో రిటైల్ అమ్మకపు స్థాయిలోనే సీసా ఒక్కంటికి స్థిరమైన మొత్తమును విధించడానికి నిర్ణయించడమైనది. ఐఎమ్ఎఫ్ఎల్ విషయములో తయారీదారులు మరియు బెవరేజెస్‌వారు పన్ను విధింపు పునర్‌నిర్మాణము నిమిత్తము అవసరమగునట్టి తయారీ ఆబ్కారీ పన్ను, అదనపు రిటైల్ ఆబ్కారీ పన్ను మరియు ఏదేని ఇతర లేవీ, పన్ను, రుసుము లేదా సెస్సును విధించేందుకు అనువుగా ఒక నిబంధనను చేయడానికి కూడా నిర్ణయించడమైనది.

అధిసూచించబడునట్టి విధముగా పై సదరు రిటైల్ ఆబ్కారీ పన్ను, అదనపు రిటైల్ ఆబ్కారీ పన్ను, తయారీ ఆబ్కారీ పన్ను మరియు అధిసూచించబడునట్టి ఏదేని ఇతర లేవీ, పన్ను, రుసుము లేదా సెస్సును ప్రవేశపెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968 యొక్క 22వ పరిచ్ఛేదమును సవరించవలసిన అవసరము ఏర్పడినది.

తదనుసారంగా, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968 (1968లోని 17వ ఆంధ్రప్రదేశ్ చట్టము)ను తగురీతిగా సవరించడానికి నిర్ణయించింది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అపుడు సమావేశములో లేనందుననూ, పై నిర్ణయమును వెనువెంటనే అమలుచేయుటకు నిర్ణయించబడినందుననూ ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) అధ్యాదేశము, 2019 (2019లోని 5వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2019 సెప్టెంబరు, 30వ తేదీన జారీచేయడం జరిగింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుచేయుటకు సదరు అధ్యాదేశముస్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించబడినది.

కె. నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కె. నారాయణస్వామి**
ఉప ముఖ్యమంత్రి
అబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్-ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.